నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

పలుచోట్ల క్రిస్మస్ వేడుకలు

- నిరుపేదలకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల ఎం.బి చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు. ముఖ్యఅతిథిగా హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి. క్రైస్తవులందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి పేద క్రైస్తవులందరికీ రాష్ట్ర ప్రభుత్వ క్రిస్మస్ కానుక దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ పురస్కరించుకొని నేడు జడ్చర్ల కేంద్రంలో ఎంబి చర్చిలో నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో కులమత బేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా సమానత్వంతో జీవించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సంతోషంగా జీవించాలని యేసుక్రీస్తు దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం పేద క్రైస్తవులందరికీ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుకగా ఇస్తున్న దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.

బాలానగర్ : బాలానగర్ ,జడ్చర్ల కేంద్రంలో ఎంబి చర్చిలో నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పేద క్రైస్తవులందరికీ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుకగా ఇస్తున్న దుస్తులను పంపిణీ చేశారు.

కరోనా వైరస్‌పై అయ్యప్ప స్వాములకు అవగాహన



నవతెలంగాణ- వనపర్తి

దేశంలో విస్తృతంగా పెరుగుతున్న కరోనా వైరస్ సబ్ వేరియంట్ జేఎన్-1 వ్యాప్తిపై మండల దీక్ష చేపట్టి శబరిమలబయలుదేరుతున్న అయ్యప్ప స్వాములకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన డా.సాయినాథ్ రెడ్డి ప్రోగ్రాం అధికారి అధ్యక్షతన అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మండల దీక్ష చేపట్టి శబరిమల యాత్ర వెళుతున్న స్వాములకు కరోన వైరస్ సబ్ వెరియంట్ జే ఎన్-1 లక్షణాలపై వివరించారు. వైరస్ వ్యాపించ్చే మార్గాలను వివరిస్తూ కేరళ లలో కరోన కొత్త వెరియంట్ ఎక్కువగా విస్తరించుచున్నదని, కావున స్వాములు మాస్క్ లు ధరించి పరిశుభ్రతలు పాటిస్తు, నీరు ఎక్కువ తాగడం, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే కరోన వైరస్ జిల్లాలో వ్యాప్తి చెందుకుండా అరికట్టవచ్చని స్వాములక్కు సూచించారు. యాత్ర కు వెళ్లివచ్చిన తరువాత ఎవరికైన లక్షణాలు అగుపడిన భయాందోళన గురికాకుండా వెంబడే దగ్గరలో ఉండే ఆసుపత్రులలో డాక్టరు ను సంప్రదించి తగిన పరీక్షలు, చికిత్స పొందాలని స్వాములకు సూచించారు. కరోనా అవగాహన కర్ర పత్రాలను, స్టిక్కర్స్ ను, మాస్క్ లను ఆలయ కమిటీ కీ అందించామన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పరిమళ , ఆలయ కమిటీ అధ్యక్షుడు నగేష్, గురు స్వాములు ముత్తు, చారి, సభ్యులు వెంకన్న, నాగరాజు, అశోక్, కురుమురుతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

- గురుకుల ఆర్సీఓ నాగార్జున రావు



నవతెలంగాణ- ధన్వాడ

విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గిరిజన గురుకులాల రీజనల్ కో ఆర్డినేటర్ నాగార్జున రావు అన్నారు. శనివారం ఆయన నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకులం సందర్శించారు. ఈ నెల 19 నుండి 22 వరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గురుకుల్ విద్యాపీఠంలో 67వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ 14 విభాగంలో ఎనిమిది మంది బంగారు పతకం సాధించారు. అలాగే అండర్ 17 విభాగంలో ఏడుగురు రజత పతకం సాధించారు.విజేతలను ఈ సందర్బంగా ఆర్సీఓ నాగార్జున రావు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, నెట్ బాల్ కోచ్ మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచిల వితరణ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచర్ల గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలోని పిల్లలకు బెంచీలు మరియు స్మార్ట్ స్క్రీన్ లను శనివారం చంద్రశేఖర్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, జగదభిరెడ్డి, బంగారు భాస్కర్,ఎం బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ -జడ్చర్ల

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జడ్చర్ల కేంద్రంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




వీడని కరోనా భయం

- వైరస్ అంటేనే అదిరిపోతున్న ప్రజలు
- సామాన్యులు కూలీలకు ముచ్చమటలు పట్టిస్తున్న వ్యాధి
- వ్యాధి సోకితే ఆర్థికంగా బలహీనపడే అవకాశం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. పలు రాష్ట్రాల్లో కొవిడ్ కొత్త వేరియంట్ కేసులు నమోదవుతుండడంతో మహబూబ్నగర్ జిల్లా వణికి పోతుంది. తాజా వేరియంట్ చిన్న పిల్లలపై ప్రభావం చూపుతోందనడంతో బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది. సైతం రోజురోజుకూ కేసుల సంఖ్య పెరుగడం తో హైదరాబాద్కు సమీపాన ఉన్న మహబూబ్నగర్ వణిగిపోతుంది. హైదరాబాదులో లో ఇద్దరు పిల్లలు కరోనా బారిన పడ్డారని తెలిసి వనికి పోతున్నారు. నగరంలోని నీలోఫర్





ఆసుపత్రిలో వీరికి పరీక్షలు నిర్వహించగా కొవిడ్ నిర్ధారణ అయింది. తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా మరో 6 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో హైదరాబాద్ సమీప జిల్లా అయిన మహబూబ్‌నగర్ వనికి పోతుంది . హైదరాబాదుకు సమీపాన షాద్‌నగర్ ,కడ్తాల్ నుండి జిల్లాకు నిత్యం వాహనాలు వచ్చిపోతుంటాయి. మహబూబ్‌నగర్ సమీపాన శంషాబాద్ విమానాశ్రయం తో పాటు రైల్వేల నుండి అనేక మంది ప్రయాణం చేస్తుంటారు. దీంతో మహబూబ్నగర్ జిల్లాకు ఎక్కువగా కరోనా బాధితులు వచ్చే అవకాశం ఉంది. అందుకనే డాక్టర్లు సిబ్బందిని అప్రమత్తం చేశారు. కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అన్ని జిల్లాల ఆస్పత్రుల్లో కొవిడ్ కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, టెస్టింగ్ సెంటర్లను సైతం అందుబాటులో ఉండేలా చూడాలని

2019లో మొదలైన కరోనా వైరస్ నాలుగు సంవత్సరాలు గడిచిన మనల్ని వీడటం లేదు. ఎప్పుడూ ఏదో ఒక రూపంలో మనల్ని పట్టిపీడిస్తోంది. ఒకసారి వ్యాధి సోకితే శరీరంతో పాటు ఆర్థికంగా కృంగిపోయే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా వృద్ధులు పిల్లలు ఈ వ్యాధి పట్ల అధికంగా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయ కూలీలు పట్టణాల్లో పని చేసే తాపీ భవన నిర్మాణ కార్మికులు ఈ వ్యాధి అంటే పోతున్నారు. ప్రభుత్వం ఎంత భరోసా ఇచ్చిన వీరికి నమ్మకం కుదరడం లేదు.



ప్రకటనలో తెలిపారు. గతంలో రెండు దఫాలుగా వచ్చిన కరోనా తో అనేకమంది మరణించారు. వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కరోనా ప్రభావం గుండెపోటు రూపంలో ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. ఇప్పుడు మరోసారి కరోనా వస్తే బతికి బట్ట కట్టడం కష్టమేనని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాలమూరు యూనివర్సిటీని పట్టించుకోని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

- పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షుడు మహేష్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల నిధులు వేయించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు పాలమూరు యూనివర్సిటీని పట్టించుకోవడంలేదని పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షుడు మహేష్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేటు ముందు సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు.ఆరాకొర నిధులతో ఇంతకాలం యూనివర్సిటీలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యూనివర్సిటీలకు అత్యధికంగా నిధులు కేటాయించి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ యూనివర్సిటీలను పటిష్ట పరచాలని డిమాండ్ చేశారు యూనివర్సిటీలలో నెలకొన్నటువంటి స్థానిక సమస్యలు, ప్రొఫెసర్ కోర్సులను రెగ్యులర్ చేయాలి. అలాగే అధిక కోర్సు ఫీజులను తగ్గించాలి. అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి హాస్టల్ డిపాజిట్ ఫీజులు ఎత్తివేత అడ్మిషన్ హాస్టల్ రెన్యువల్ల పేరుతో జరిగే మోసాలను ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీకి లా కళాశాల తొందరగా



తీసుకురావాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్ల నిధులను కేటాయించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో . ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూతురు కిడ్నాప్‌కు తండ్రి యత్నం

- కారులో నుంచి బయటపడ్డ యువతి
- పోలీసుల అదుపులోకి ఇద్దరు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రేమ వివాహం చేసుకున్న కుమార్తె ను కిడ్నాప్ చేసేందుకు తండ్రి ప్రయత్నించిన ఘటన తిమ్మాజిపేట మండలంలో చోటుచేసుకుంది. సినీ ఫక్కీలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండలానికి చెందిన అచ్చయ్య తిమ్మాజిపేటలో చిరు వ్యాపారం చేసుకుంటూ ఉండేవారని తెలిపారు. గత జనవరిలో కుమార్తె అంకిత తిమ్మాజిపేటకు చెందిన విష్ణు అనే యువకుడ్ని ప్రేమించి వివాహం చేసుకుంది. ఇద్దరి కులాలు వేరుకవడంతో అమ్మాయి తల్లిదండ్రులకు ఈ వివాహం ఇష్టం లేకపోయింది. దీంతో కూతుర్ని ఎలాగైనా ఇంటికి తీసుకురావాలని వారు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో శనివారం మండల కేంద్రంలో ఉంటున్న కూతుర్ని కిడ్నాప్ కు ప్రయత్నించారు ఇంట్లో ఎవరూ లేరు సమయంలో రెండు కార్లలో కొంతమందితో కలిసి వచ్చిన తండ్రి అచ్చయ్య తల్లి అంజమ్మలు కుమార్తెను బలవంతంగా కారులో కారులో ఎక్కించుకున్నారు. ఈ క్రమంలో అడ్డుపడిన ఆమె అత్త వెంకటమ్మ ను భర్త సోదరుడు లక్ష్మయ్య పై దాడి చేశారు. అనంతరం అంకితను కారులో ఎక్కించుకొని బిజినపల్లి వైపు తీసుకువెళ్లారు ఈ



క్రమంలో అంకిత కేకలు వేయడం విషయం తెలుసుకున్న భర్త స్నేహితులు బంధువులు వారిని వెంబడించడంతో బిజినాపల్లి లో అమ్మాయిని వదిలిపెట్టి వారు పరారయ్యారు. అందులో ఒకరిని అమ్మాయి తల్లిని స్థానికులు పట్టుకొని పోలీసుల కు అప్పగించారు. దీనిపై అంకిత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తల్లిదండ్రితో పాటు మరో నలుగురిపై కిడ్నాప్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

పరిశోధనాత్మక జర్నలిజం పేరుతో పాత్రికేయ విలువల హననం

- 5 ఎకరాల స్థలం అద్దెపై ఖండించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- కల్పిత కథనాలతో ప్రజలదృష్టిని ఆకర్షించాలనుకునే ఆనందం ఎక్కువ కాలం నిలవదు
- ఉద్యాన విశ్వవిద్యాలయం బోర్డు, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ స్థాయిలో 5 ఎకరాలకు చేసుకున్న అద్దె ఒప్పందం



నవతెలంగాణ- వనపర్తి

పరిశోధనాత్మక జర్నలిజం పేరుతో పాత్రికేయ విలువలను హననం చేస్తున్నారని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం బోర్డు కు కేటాయించిన అద్దె ఒప్పందంపై శనివారం ప్రచురితమైన వార్తలపై ఆయన స్పందించారు. జర్నలిజం పేరుతో తప్పుడు రాతలు, తలతిక్క ఆరోపణలు చేయడం సమాజానికి మంచిది కాదని ఆరోపించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం బోర్డు, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ స్థాయిలో 5 ఎకరాలకు చేసుకున్న అద్దె ఒప్పందాన్ని తనకు అంటగట్టే ప్రయత్నం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. 5 ఎకరాల స్థలం 33 నెలలకు నెలకు రూ.58 వేల అద్దె ఒప్పందాన్ని రూ.500 కోట్లకు ముడిపెట్టి తనకు ఆపాదించి, బురదజల్లే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఆ ఒప్పందానికి, గత ప్రభుత్వానికి, మాజీ వ్యవసాయ మంత్రికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అసలు ఆ ఒప్పందం విషయం ప్రభుత్వం దృష్టికి గానీ, మంత్రి గా తన దృష్టికి గానీ వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎలాంటి నోట్ ఫైల్ కూడా సర్క్యులేట్ కాలేదన్నారు. పూర్తిగా యూనివర్శిటీ స్థాయిలో జరిగిన ఒప్పందం మీద అడ్డగోలు వక్రీకరణలు చేయడం మంచిది కాదన్నారు. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని, నిరా ధార ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఊహాజనిత ఆరోపణలు, కల్పిత కథనాలతో ప్రజలదృష్టిని ఆకర్షించాలనుకునే ఆనందం ఎక్కువ కాలం నిలవదు అన్నారు. దానికి పరిశోధనాత్మక జర్నలిజం అని పెట్టుకోవడం పాత్రికేయ విలువల పతనానికి పరాకాష్ట అన్నారు. ఉద్యాన విశ్వ విద్యాలయంలో 5 ఎకరాల స్థలం అద్దె విషయంలో అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

అన్నదాత ఆత్మాహుతి

రైతేరాజు - రైతు బాంధవుడు
పదాల అర్థం మారింది ! పరిస్థితి అస్తవ్యస్తమైంది
రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమై
అవి పచ్చి హత్యలైనా ఆత్మహత్యలుగా పరిణమించడం
వంచనకు బలైన విగతజీవుల దౌర్భాగ్యం
ఇదీ మన అన్నదాత రైతన్నల విషాదగాథ
ఆకాశం ఎర్రబడ్డది ఆగని మేఘాలు గర్జించవు
వర్షించని ప్రకృతి - రైతుల పాలిటి శాపమైంది
కరుణించి వర్షించినా నీరంతా సముద్రం పాలే
రైతన్నల ఊటబావులు - దప్పికగొన్న దాహార్తులు
ఇది చరిత్ర ఎరుగని దారుణం
హత్యలు అణుయుగంలో అతి సామాన్యమైనా
అన్నదాత ఆత్మాహుతి అతి హేయం!
కాలం విసిరిన పెనుసవాలు - మానవజాతి ఉనికినే ప్రశ్నిస్తుంది.
ప్రజా ప్రభుత్వాలు - రైతు సంక్షేమం అన్నీ ఎండమావులే!
ఆత్మహత్యల సంబరాల్ని పండగల్లా పోషిస్తోంది
వ్యవస్థ వెన్నెముక మన రైతన్నలు
నిలువు దోపిడికి గురైన దీన జనులు
ఋణదాతల ధనదాహం - ఆగని ఆత్మహత్యలకు ప్రేరేపకం
పండని పంటలు - రైతుల పాలిటి ఆరని మంటలు
శ్రమదోపిడి సాహిత్యంలో ఒక అందమైన పదం
అది నిత్యజీవితంలో మరింత అందాన్ని సంతరించుకుంది
మనిషి ఒక వ్యాపార వస్తువు - రాగద్వేషాలకతీతమైన
పరిశుద్ధ వ్యాపారం
రక్తమాంసాలతో వ్యాపారం
అనధికారంపై అధికారం వ్యాపారం
అవిద్యపై విద్య వ్యాపారం
అజ్ఞానంపై విజ్ఞానం వ్యాపారం
ఓటర్లతో 'రాజకీయం' వ్యాపారం
శ్వాస వున్నా - శ్వాస ఊడినా శవంతో వ్యాపారం
విషవలయాల ఈ వికృత వ్యాపారం - రైతుల పాలిటి యమపాశం
పొట్టనిండా పట్టెడన్నం పెట్టే శ్రామికులు
చుక్కాని లేని నావలా నడిసంద్రంలో పయనం
తీరం తీర్చే నాథుడు అవతరించడం లేదు
జవసత్వం లేని విత్తనాలు
పంటపోషణకు పనికిరాని వ్యర్థరసాయనాలు
క్రిముల్ని సంహరించక పాదుల్ని హరించే పెస్టిసైడ్స్
అన్నదాతల హత్యలకు ఆలవాలమైన సైనైడ్స్
ప్రభుత్వ శాఖల్లో ప్రతి పదిమందికే ఓ యూనియన్
'కన్నం' పడ్డ ప్రభుత్వ ఖజానాపైనే అందరికన్ను
ఏ ఉద్యమం రైతు రాజును రక్షించింది?
ఎక్కడో ఉప్పెనలా ఉత్తరంలో పెరిగిన టికాయత్
కోటి ఆశల్ని ప్రోగుచేసి - క్రాంతిరథాన్ని పట్టాలపైన నెట్టి
ప్రభుత్వ పదఘట్టనల క్రింద
పాపం పరితపించి పారిపోయాడు.
కవిత్వం కలలు స్పందన రూపాలు
అర్థగాంభీర్యం లేని వ్యర్థభావాలు
చిత్తశుద్ధి లేని చింతన
ఉదాత్తత కరువైన భావుకత
అవి ప్రజల బాధల్ని పరిష్కరిస్తుందా?
ఆవేదనలో నీతి కొరవడింది.
ఆవేశంతో నిజాయితీ మృగ్యమైంది.
గుండెలోతులలో స్వచ్ఛత కరువైంది.
స్తబ్దత రాజ్యమేలే కీకారణ్యం
హత్యలు ఆత్మహత్యలు ఆధునిక జీవిత చక్రం
ఆవేదనలోంచి నిర్వేదం - అది మథించిన ఆలోచన
ఒక స్వభావన సాకారం
పరిణతి చెందిన మానవమేధస్సు
సమస్యల పరిష్కారంపై సంధించిన ధనస్సు
పరిమళించే మానవ హృదయం
అదొక అమృత కలశం
జీవనరాగం సజీవం - అది
మృత్యువెరుగని అమర్త్యరాగం
(10 సంవత్సరాల క్రితం రైతుల దీనస్థితి నేపథ్యం)
(జాతీయ రైతు దినోత్సవ సందర్భం)

కే.లక్ష్మణ్ గౌడ్ ,లుంబిని
9704930509
మహబూబ్ నగర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం డిసెంబర్ 24, 2023 www.navatelangana.com

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్లు



నవతెలంగాణ -వనపర్తి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌లు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఉత్తర ద్వారం నుండి ప్రవేశించి ప్రత్యేక పూజలు చేశారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో కలెక్టర్ తేజ నందలాల్ పవార్ హజరు



నవ తెలంగాణ వనపర్తి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకోని శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వనపర్తి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంజిత్ గంగ్వార్ తో కలిసి స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పవిత్ర వైకుంఠ ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకొని, జిల్లా ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ రంగనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక ఆలయంలోని రంగనాథ స్వామిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. తెల్లవారుజాము నుండి భక్తులు భారీ సంఖ్యలో ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఎమ్మెల్యే మెగా రెడ్డి శ్రీ రంగనాథ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీరం రాజశేఖర్ రెడ్డి రాజు గౌడ్ ఈశ్వర్ రెడ్డి తో పాటు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తి నింపాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.
- యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాదు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియంలో వనపర్తి జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజనోత్సవాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డితో కలిసి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాలేదని, యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని వనపర్తి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ యువజన ఉత్సవాల్లో భాగంగా వివిధ కళా రంగాలలో విద్యార్థుల కోసం చేపడుతున్న పోటీలలో విద్యార్థులు ప్రతిభను కనబడచాలని సూచించారు. యువత ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను అధిరోహించాలని కోరారు. 'వంద మంది యువకులును నాకు ఇవండీ... దేశంలో నేను క్రాంతి తీసుకోస్తాను అన్న వివేకానందుడి మాటలను జిల్లా కలెక్టర్ గుర్తు చేస్తూ యువతలో స్ఫూర్తి నింపారు. యువత, విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన మార్గాలకు అనుగుణంగా జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలన్నారు. విద్యార్థులు తమ మేధాశక్తి ని ఉపయోగించి ఉన్నత స్థాయిలో రావాలని, యువతలో ఉన్న శక్తి ని వెలికి తీసి నాయిపుణ్యంతో ప్రతిభ చాటాలని సూచించారు. వనపర్తిలో యువజనోత్సవాలను చేపట్టిన అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం విద్యార్థులు జానపద కళా రంగ ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. యువజన ఉత్సవాలలో జానపద నృత్యము, జానపద గేయము, కథా రచన, డెకరేషన్, పోస్టర్ మేకింగ్, ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. యువజన ఉత్సవాల్లో నిర్వహించిన కళారంగ పోటీలలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలియజేశారు. విజేతలకు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. మొదటి బహుమతి పొందిన విజేతలను రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపుతామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, యువజన, క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదవారికి సహకారం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలు వదిలి సేవా దృక్పథం ఏర్పరచుకోవాలని, ప్రతి పేద వారిని గుర్తించి వారి కుటుంబాన్ని గుర్తించి వారికి సహాయ సహకారం అందించాలని కోరారు. పార్టీలు పక్కనపెట్టి ఆత్మకూరు మండల అభివృద్ధికి పాటు పడాలని, పేదరికంతో పోట్లాడాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సూత్రాలను ప్రతి ఇంటికి, ప్రతి గడపకు చేరుటకు కృషి చేయాలన్నారు.,ఇది వరకు మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టే పద్ధతికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం మన ప్రియతమ నేత రేవంత్ రెడ్డి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మీకు ఇచ్చే ఇట్టి కానుకలు కుటుంబాలకు సంఖ్య ఎక్కువగా ఉన్నదని కిట్లు తక్కువగా ఉన్నాయని అయితే ప్రస్తుతం ఒక 1000 కిట్లు ఎమ్మెల్యే కోటా కింద తెప్పించడం జరిగిందన్నారు. కావున మరికొన్ని కుటుంబాలకు ప్లాస్టర్లు, గుర్తించి అట్టి జాబితా ఎమ్మార్వో గారికి ఇచ్చినట్లయితే మరికొన్ని కిట్లు ఇచ్చే అవకాశం ఉంది, ప్రతి పేదవారికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా అందరి తరఫున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పీటీసీ శివరంజని ,మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్,పిసిసి అధికార ప్రతినిధి,గౌడ సంఘం రాష్ట్ర చైర్మన్ కే నాగరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు తులసిరాజు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

నవ తెలంగాణ- ఊట్కూర్

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మక్తల్ మండలంలో చోటుచేసుకుంది ఎస్సై ప ర్వతలు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మక్తల్ మండల పరిధిలో గుర్లపల్లి వాగు నుండి అక్రమంగా మక్తల్ కి ఇసుక తరలిస్తుంటే మక్తల్ పోలీసులు గుర్లపల్లి శివారులో రెండు ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పర్వతాలు తెలిపారు.



వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

ప్రతిభకు వైకల్యం అడ్డు కాకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో వనపర్తి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యంగులు గొప్ప మనసున్న కష్టజీవులని అన్నారు. పెండింగ్ లో ఉన్న దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం దివ్యంగుల పెన్షన్ పెంచబోతుందని అన్నారు. వనపర్తిలో దివ్యాంగుల అసోసియేషన్ కు స్థలం కేటాయింపు చేస్తాం అని అన్నారు. వనపర్తి ప్రజా భవన్ లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాని తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా రావచ్చని స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకల్లో మాట్లాడుతూ దివ్యాంగులు తమ నైపుణ్యంతో అన్ని రంగాలలో ప్రతిభను చాటుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదని, దివ్యాంగులు సహితం నిరంతర శ్రమతో అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొని యాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు చేరేలా అన్ని చర్యలు చేపడుతున్నామని సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలపై మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మీ సమస్యలు ఏమైనా ఉన్న తెలియజేయవచ్చని సూచించారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం దివ్యంగుల క్రీడాలలో విజేతలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తో కలిసి బహుమతులను అందజేసి వారిని అభినందనలు తెలియజేశారు. జూపల్లి వెంకట కృష్ణ అనే దివ్యంగులు తనకు చేతి చంక కర్ర లేక నడవలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తన సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డి డబ్ల్యు ఓ రామామహేశ్వర్ రెడ్డిని పిలిపించి తక్షణమే తనకు చంక కర్రలను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే చంక కర్రలను అందజేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్స అందేలా చూస్తామని దివ్యాంగులు వెంకట కృష్ణకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, డిడబ్ల్యుఓ రామా మహేశ్వర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యులు, వెంకటరమణమ్మ, రాజేంద్రప్రసాద్, డిఆర్‌డిఓ నరసింహులు, అడిషనల్ డిఆర్డిఓ రేణుక, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులను బడిలో చేర్పించిన అధికారులు

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామానికి చెందిన మిట్ట కడుపుల, ఎల్లయ్య జ్యోతిల దంపతుల కుమారుడు చందు 11 సంవత్సరాలు కూతురు అనూష పది సంవత్సరాలు బడి మానేసి గొర్ల కాపరిగా బాల కార్మికులుగా అని పని చేస్తున్న వారిని ఎంపీడీవో కథలప్ప ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఏఎస్ఐ చంద్రారెడ్డి గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కలిపించి చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని రెగ్యులర్గా విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయకుమార్ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ గౌడ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు బాల గౌడ్ సి అర్ పి వెంకటేష్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

పూర్వ వీఆర్ఏలకు ఐడి లు ఇవ్వలేదు!

- వీఆర్ఏల జిల్లా చైర్మన్ ఆర్ విజయ్



నవ తెలంగాణ కందనూలు

గత ప్రభుత్వం పూర్వ వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. రికార్డ్ అసిస్టెంట్లు గానీ జూనియర్ అసిస్టెంట్లు మరియు ఆఫీసు సబర్నేట్‌లో వివిధ డిపార్ట్మెంట్లో కూడా పంపియడం జరిగింది. కానీ ఇప్పటికే ఐడీలు జీతాలు మాత్రం ఇవ్వలేదు ఇదే కాకుండా మిగతా 61 సంవత్సరాలు దాటిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి. మరియు చనిపోయిన వీఆర్ఏల స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి. సమ్మె కాలపు జీతం కూడా ఇవ్వాలి ఇవన్నీ ఇప్పటికే చేయవలసి ఉండేది కానీ గత ప్రభుత్వం ఐదు నెలలు గడుస్తున్నా ఏం చేయలేకపోయినది కావున ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం గౌరవ సీఎం రేవంత్ రెడ్డి సార్ దృష్టిలో ఉంచుకొని మా పూర్వ వీఆర్ఏలకు అందరికీ న్యాయం చేయగలరన్నారు. ప్రత్యేకంగా గౌరవ సీఎం రేవంత్ రెడ్డి సార్ గారిని వేడుకుంటున్నాం మాకు జీతాలు ఇచ్చి మా జీవితాలను బాగుపరచాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాము..మీకు రుణపడి ఉంటామని తెలియజేస్తున్నాను.

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు నందకిషోర్ ఎంపిక

నవతెలంగాణ- కందనూలు



67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ 17వ బాలుర కబడ్డీ పోటీలు హనుమకొండలో జరిగిన టోర్నమెంట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు నల్గొండ జిల్లా జట్టుపై అత్యంత ప్రతిభను కనబరిచి ఫైనల్లో. హెూరా హెూరీగా సాగిన పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారుడు నందకిషోర్ మంచి క్రీడ ప్రతిభ ప్రదర్శన ఇవ్వడం వల్ల రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచేందుకు కీలక పాత్ర పోషించాడు. నందకిషోర్ క్రీడాకారుడు కామారెడ్డి జిల్లాలో జనవరిలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి నేషనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా క్రీడాకారుడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పాండు, జిల్లా %ట్రాజ% సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ , జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి లు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారున్ని అభినందించారు . మంచి నైపుణ్యం గల క్రీడాకారులు తయారుచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ,కోచ్ మేనేజర్లందరి కూడా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున ప్రత్యేకమైనటువంటి అభినందనలు అందించారు.లింగాల పాఠశాల 10వ తరగతి విద్యార్థి నందకిషోర్ జాతీయ స్థాయి క్రీడల్లో మంచి క్రీడ స్ఫూర్తిని చాటి రాణించాలని ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు కోరారు.

అభ్యుదయ రచయితల సంఘం(అరసం)



నవతెలంగాణ - కందనలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రచయిత ప్రొఫెసర్ డాక్టర్.పి.మల్లికార్జున్ గారి లైబ్రరీలో అరసం కార్యవర్గం సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు కల్వకోలు మద్దిలేటి, ఉపాధ్యక్షులు డా:శ్రీమతి.ఎల్.విజయ, కోట్ల గౌతమ్ప్రధాన కార్యదర్శి:బొడ్డుపల్లి.సాయిశంకర చారిసహాయ కార్యదర్శులుయం.డి.ఇద్రీస్, నూనె. క్రాంతి కుమార్ ,కోశాధికారి కుమారి యార.హరిణిరాష్ట్ర కార్యవర్గం డా: పెబ్బేటి.మల్లికార్జున్, ఈ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కేంద్రంలో అరసం రాష్ట్ర సాహిత్య సదస్సును త్వరలోనే నిర్వహించాలని నూతన కమిటీ తీర్మానం చేయడం జరిగింది.ఈ కమిటీ రాష్ట్ర పరిశీలకులుగా డాక్టర్. పెబ్బేటి. మల్లికార్జున్ వ్యవహరించారు.భవిష్యత్ లో సమాజంలో అభ్యుదయ భావాజాలన్ని వ్యాప్తి చేయడానికి మ వంతు కృషి చేస్తామని డాక్టర్ మల్లికార్జున్ తెలియజేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల 4వ తరగతి విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు గురుకుల స్టడీ మెటీరియల్, 5వ తరగతి విద్యార్థులకు నవోదయ స్టడీ మెటీరియల్ లను మహదేవ్ పూర్ గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు తన మాతృ మూర్తి సరస్వతమ్మ తో కలిసి అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దాత సైదులు మాట్లాడుతూ.. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ స్థాయికి చేరుకున్న కాబట్టి పే బ్యాక్ టు ది సొసైటీలో భాగంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపయోగపడే ఈ స్టడీ మెటీరియల్ అందిస్తున్నాను. కాబట్టి విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని నవోదయ, గురుకుల సీట్లు సాధించి భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకొని మీరు కూడా పేద వారికి సహాయం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ , పద్మావతి మేడంలు, విద్యార్థులు దాత సైదులు గారికి, సరస్వతమ్మకు ధన్యవాదాలు తెలియజేశారు. దాతలను శాలువాతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పి హెచ్ డి స్కాలర్ మహదేవ్,కుర్మయ్య, పరిమేష్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పి.వి.కి ఘన నివాళి

నవతెలంగాణ కందనూలు



తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, అపర చాణిక్యుడు స్వర్గీయ పీవీ నరసింహారావుగారి 19వ వర్ధంతి సందర్భంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులో గల పి.వి.విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ... అన్ని రంగాలలో భారత్ వెనుకబడి ఉన్న సమ యంలో శ్రీ పి వి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనేక విప్లవాత్మక నూతన ఆర్థిక, పారిశ్రామిక, విదేశాంగ, వ్యవసాయిక విధానాల ద్వారా భారత దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు విశేష కృషి చేశారన్నారు. ఆ ఫలితాలను ఇప్పుడు భారత ప్రజలు అనుభవిస్తున్నారని తెలియజేశారు. అటువంటి మహనీయుణ్ణి స్మరించుకోవడం, ఆయన ఆశయాలను కొనసాగించడం మన అందరి కర్తవ్యం అని వారు అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ సునీంద్ర కుమార్, సంఘ బాధ్యులు పెంటమరాజు జగన్ మోహన్ రావు, రాజ శేఖర్ రావు, మురళీధర్ రావు, భరత్ కుమార్, ప్రకాశ్ శర్మ, వావిలాల రాజశేఖర్ శర్మ, ఆనంద్ శర్మ, రాజశేఖర్ శర్మ మరియు చంద్రమోహన్, సతీష్,లక్ష్మికాంత్ రెడ్డి, రాధిక, సురేఖ, పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి దైవ దర్శనం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామం లక్ష్మీ నరసింహ ఉత్తర ద్వారం స్వామి వారిని శనివారం దర్శించుకున్న గౌరవ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి దైవ దర్శనానికి విచ్చేసిన సందర్భంగా గజమాలతో గ్రామ ప్రజలు ఆహ్వానం పలకడం జరిగింది. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయాన్నే దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించిన సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే డా . చిక్కుడు వంశీకృష్ణ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో విరజిల్లాలని లక్ష్మీనరసింహ ఉత్తర ద్వారం స్వామి వారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

కందనూలు:శ్రీరంగాపురం శ్రీ రంగనాయక స్వామిని కుటుంబసమేతంగా ధర్శించుకున్న జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఎస్పి కుటుంబసభ్యులను గణంగా సత్కరించి ఆశీర్వదించిన అలయ వేదపండితులు ఉన్నారు

ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి

- అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రతి శనివారం ప్రజావాణి
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



నవ తెలంగాణ- అచ్చంపేట

నియోజకవర్గ సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రతి శనివారం వివిధ శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రజావాణిలో ప్రారంభించారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు క్యాంప్ ఆఫీస్ పేరును అంబేద్కర్ ప్రజా భవన్ గా మార్చుకోవడం జరిగిందన్నారు. ప్రతి శనివారం ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధించిన శాఖ అధికారులతో ప్రజావాణిలోని చర్చించి సమస్య పరిష్కారానికి సాధ్యమైనంతవరకు కృషి చేస్తానన్నారు. నేను పాలకుని కాదు మీ సేవకుని అని మీరిచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. దళారులు పైరవీ కారులు ప్రమేయం లేకుండా బాధితులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో ఎంట్రీ చేసి దరఖాస్తు పైన విచారణ ఎంతవరకు వచ్చింది అనే అంశం నేరుగా ఫిర్యాదుదారులకు చేరవేస్తామని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజా ప్రభుత్వం అంటూ నామకరణం చేశారు. పారదర్శకంగా ప్రజాపాలన కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వివిధ దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వచ్చిన ప్రజలకు వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం భోజనం సౌకర్యం కూడా వచ్చే వారం నుంచి అమలు చేస్తామన్నారు. ప్రజావాణిలో



భాగంగా మొదటి దరఖాస్తు మన్ననూరు బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి నిఖిత కుటుంబానికి ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది రాజేందర్, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు కౌన్సిలర్ గౌరీ శంకర్ తదితరులు ఉన్నారు

నయనానందకరం.. వైకుంఠ ఏకాదశి

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా అంతటా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవైష్ణ వాలయాల్లో స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం బారులు తీరారు. నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యంత పురాతనమైన వైష్ణ ఆలయాల్లో ఒకటైన శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేక వాహనంపై ఉత్తర ద్వారం నుంచి బయలుదేరి గ్రామ పురవీధుల గుండా భక్తులకు దర్శన భాగ్యాన్ని అందించారు. స్వామి ఊరేగింపు భక్తుల భజనలు, కోలాటాలతో సాగింది. ఉదయం నుంచి ప్రారంభమైన దర్శనాలు భక్తుల రద్దీతో సాగాయి. పలు ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పారాయణాలు జరిగాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకోవడం మహద్భాగ్యంగా భావించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, సతీమణి మహేశ్వరి, కుమారుడు ఇషాన్ అథరు కుటుంబ సమేతంగా శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి వారి ఊరేగింపు సేవలో పాల్గొని, ఉత్తర ద్వారం దర్శనం గుండా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కలెక్టర్ కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ చైర్మన్



కూచుకుళ్ళ నరసింహారెడ్డి, కార్యదర్శి గంధం ప్రసాద్, అర్చకులు గ్రామ సర్పంచ్ తదితరులు పూజా కార్యక్రమంలో ఉన్నారు.అర్చకులు అభిషేకాలు అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు ఇచ్చారు.పాలెం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలన



నవతెలంగాణ - ఉప్పునుంతల

ప్రభుత్వ పాఠశాలలలో అమలు చేస్తున్న "తొలిమెట్టు" కార్యక్రమాన్ని పరిశీలించిన ఉప్పునుంతల మండల్ నోడల్ అధికారి జి చంద్రశేఖర్ గారి బృందం ఉప్పునుంతల మండలం వెల్టూరు కాంప్లెక్స్ పరిధిలోని శనివారం గువ్వలోనిపల్లి, పీరాట్వానిపల్లి, ఈరోట్వనిపల్లీ, పాఠశాలలను ఉప్పునుంతల మండల తొలిమెట్టు నోడల్ అధికారి శ్రీ జి చంద్రశేఖర్ జిహెచ్ఎం, వెల్టూర్ కాంప్లెక్స్ హెచ్ఎం పి రవి శేఖర్, తొలిమెట్టు రిసోర్స్ పర్సన్ రామస్వామి గార్లు వివిధ పాఠశాలలను పరిశీలించారు. వెల్టూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను తొలిమెట్టులో అమలు చేస్తున్న రికార్డ్స్ ను తెలుగులో గణితంలో ఇంగ్లీషులో వచ్చిన నూతన విధానాలను, కృత్యాలను, సోపానాల ప్రకారంగా విద్యాబోధనను, నెల నెల విద్యార్థుల ప్రగతిని అంచనావేశ విధానాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సమాజ భాగస్వామ్యాన్ని నెలకొల్పడానికి తల్లిదండ్రులతో విద్యాభిమానులతో సలహాలు, సూచనలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో అవసరమని ఎఫ్. ఎల్. ఎస్. నోడల్ అధికారి చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. వెల్టూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో 90 శాతం పైగా రికార్డ్స్ చాలా బాగున్నాయని, పిల్లల ప్రగతి బాగుందని, ఇలాగే ముందుకు సాగాలని ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్ఎం రవిశేఖర్ ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం..



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన మెరుగు పోచమ్మ శుక్రవారం మృతి చెందారు. పోచమ్మ కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాకట్ల రమేష్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట శ్రీధర్ యాదవ్ , జల్లెళ్ల వెంకటయ్య , మెరుగు శ్రీను, మెరుగు , వెంకటయ్య , పాల కేంద్రం అధ్యక్షులు రవి తదితరులు ఉన్నారు.

31న ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం



నవతెలంగాణ- కందనూలు

ఈనెల 31న ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం ప్రముఖ రచయిత్రి సామాజిక ఉద్యమ కారిని డాక్టర్ వినోదిని మాదాసుకు అవార్డు ప్రదానం చేస్తున్నట్లు పురస్కార కమిటీ చైర్మన్ ఎదిరెపల్లి కాశన్న తెలిపారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ అవార్డు పురస్కార కరపత్రాలను కవులు రచయితలు విడుదల చేశారు. ఈనెల 31న ఆదివారం ఉదయం 11గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హల్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ చింతకింది కాసీం,, అవార్డు గ్రహీత డా.వినోదిని మాదాసు హాజరవుతున్నారని కాశన్న తెలిపారు. పురస్కారానికి 20వేల నగదుతో పాటు శాలువా మెమొంటో జ్ఞాపిక అందచేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ వినోదిని, అనేక సాహితీ పత్రికలపై కవిత్వం రచనలను రచించారని తెలిపారు. దాహం నాటకం, నీలిమేఘాలు ,వేగుచుక్కలు, బ్లాక్ ఇంక్ కవితా, కథా పరిశోధన సంపుటాలను ప్రచురించారని,తెలిపారు. డా.వినోదిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అస్పృశ్యత నివారణ ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తూ జోగిని ,సిడే,వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు కృషిచేశారని, సామాజిక తాత్విక స్త్రీవాద రచయిత్రిగా, తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ స్థానంలో ఉన్న రచయిత్రి అనికాశన్న తెలిపారు. ఈ స్మారక పురస్కార కార్యక్రమానికీ కవులు కళాకారులు ఉపాధ్యాయులు, మేధావులు బంధుమిత్రులు సామాజిక ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కరపత్రము ఆవిష్కరణ కార్యక్రమంలో ,వనపట్ల సుబ్బయ్య , కందికొండ మోహన్ ,వహీద్ ఖాన్ ,ముచ్చర్ల దినకర్ శివశంకర్ మురళీధర్ రావు ఆర్ సత్యం రవి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడి

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్ కుమార్
- బొప్పల్లిలో విజయవంతమైన రైతు దినోత్సవం

నవతెలంగాణ- తెలకపల్లి

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట్ కుమార్ , డాక్టర్ వెంకటేషన్, డాక్టర్ లక్ష్మణ్ హైరే లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో నామ్(నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రిసర్చ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని (కిసాన్ దివస్) గ్రామ సర్పంచ్ చింతపరుశరాములు అధ్యక్షతన గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులకు వ్యవసాయంలో మెలకువలను, భూమిని సారవంతంగా చేసే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను, జీవన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జీవన ఎరువులు ఏర్పాటు ఎలా వాడాలి వాటి ఉపయోగాలు



పశువులు తగ్గిపోయిన ఈ కాలంలో ఎరువుల లభ్యం కొరతవల్ల భూసారం తగ్గిపోతుందని ప్రత్యామ్నాయంగా భూమిలో సూక్ష్మజీవులను పెంచడానికి జీవన ఎరువుల (ట్రై కోడర్ మా) వల్ల లబ్ధి చేస్తాయని తెలిపారు. అదేవిధంగా వారు తీసుకువచ్చిన మల్టీ విటమిన్ మొక్కలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువులను వాడుతున్న రైతులు సుధాకర్ రెడ్డి అల్వాల బాలచంద్రయ్య బెల్లే రాములు కేసుమూల్లానరసయ్య, చింత పరశురాములు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత పరశురాములు, ఏ ఈ ఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం గ్రామ రైతులు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -బల్మూరు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన వాలీబాల్ టోర్నమెంట్లో మండల కేంద్రం బల్మూరుకు చెందిన బాలుర ఎస్సీ హాస్టల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటుకున్నారని హాస్టల్ వెల్ఫేర్ అధికారి పాండు నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బాలబాలికల ఆటలు జరిగాయని తెలిపారు. ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు పాల్గొన్న వాలీబాల్ టోర్నమెంట్ లో బల్మూరుకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి పొందినట్లు ఆయన తెలిపారు. గెలుపొందిన వారికి జెడ్పీ సీఈవో ఉషా చేతుల మీదుగా కప్పు మరియు మెడల్స్ బహుమతి అందజేశారని తెలిపారు. బహుమతుల అందజేత కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్ హాస్టల్ సంక్షేమాదికారి పాండు నాయక్ హాస్టల్ కు చెందిన వాలీబాల్ టోర్నీ విద్యార్థులు ఉన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు యువకులు అభినందించారు.



రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియనిషప్‌లో కందనూలు క్రీడాకారులు ప్రతిభ

నవ తెలంగాణ- కందనూలు

కామారెడ్డిలో జరిగిన 9వ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పోటీల్లో కందనూలు జిల్లా క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్స్ తో మెరిశారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు వీరే మెన్ కేటగిరీ 10 కి.మీ పరుగు పందెంలో, రమావత్ రమేష్ చంద్ర ,ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్), అండర్ -18 బాలుర విభాగం 6 కి.మీ పరుగు పందెంలో మోహిత్ చౌదరి ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్) అండర్ -16 బాలురు 2 కి.మీ విభాగంలో డి.సంతోష్ కుమార్ ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్)సాధించడంతో పాటు.....మెన్ కేటగిరీ 10 కి .మీ పరుగు పందెంలో రమావత్ రాందాస్ 30వ స్థానంలో నిలవగా , ముడావత్ రాములు 67 వ స్థానం, శివ నాగరాజు 69 వ స్థానంలో నిలవడంతో లిమెన్ విభాగంలో కందనూలు జిల్లాకు సెకండ్ ఛాంపియన్షిప్‌లి లభించింది.

ఈ నేపథ్యంలో క్రీడాకారులు చేసిన ఉత్తమ ప్రదర్శన పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యులు శివ కుమార్ ,శ్రీకాంత్ శేఖర్, హైమావతి,విష్ణులతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు,సంయుక్త కార్యదర్శి పరశురాం, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి , ఉప్పల్వాయి అథ్లెటిక్స్ అకాడమీ కోచ్ సురేష్ లతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నలుగు తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం | డిసెంబర్ 24.2023 | www.navatelangana.com

ప్రభుత్వ కార్యక్రమానికి పిలువ లేదని కలెక్టర్ కు ఫిర్యాదు



నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలో నిర్వహించిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమానికి తనను ఆహ్వానించలేదని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ ఆరోపించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తరపున నిర్వహించే క్రిస్మస్ సంబరాలు, కానుకల పంపిణీ కార్యక్రమానికి ప్రజాస్వామ్య యుతంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన తనను, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను అధికారులు ఆహ్వానించలేదని ఆమె తెలిపారు. ఇందుకు బాధ్యులైన అధికారుల పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫోన్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశారు. మరోసారి ఇలా జరగకుండా చూస్తానని అదనపు కలెక్టర్ వివరణ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదును కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రుక్కు, పెద్దముక్తార్, కాసిం, సుధాకర్, శీను తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా లో మైనర్ బాలలను ఎవరైన బడిమానుపించి వెట్టిచాకిరి చేయిస్తే అది నేరంగా పరిగణించబడుతుందని, అందుకు కారకులైన వారిపై కఠినంగా వ్యవరించడంతోపాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. 2024 జనవరి 1నుండి 31వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-10 నిర్వహణ నోడల్ అధికారి డిఎస్పి కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, చైల్డ్ లైన్, బాల రక్ష భవన్, సఖి సెంటర్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు ఆపరేషన్ స్మైల్ టీం కు నియమించిన పోలీస్ సిబ్బంది తో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు 18 సంవత్సరాల లోపు బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలు వ్యవసాయ పనుల్లో ఉన్న గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో కార్మికులుగా పనిచేస్తూన్న, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్లలో, మరే ఇతర ప్రదేశాలలో ఉన్న తప్పిపోయిన, వదిలివేయబడిన, పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం, పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు .తల్లిదండ్రులు కూడా తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లలను తమ పనులకు ఉపయోగించకుండా వారి బంగారు భవిష్యత్ కై బడికి పంపించాలని, తల్లిదండ్రులు అయిన సరే తమ పిల్లలను బడి మాన్పించి పనులకు ఉపయోగిస్తే అది నేరంగా పరిగణించబడుతుందని అట్టి వారి పై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్-10 టీం కు ప్రత్యేకంగ ఒక ఎస్సై మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అన్ని మండలాలలో విద్య శాఖ అధికారి దగ్గర డ్రాప్ ఔట్ విద్యార్థుల జాబితా తీసుకోవాలని, జాబితా ఆధారంగా వారిని ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించాలని ఎస్పీ సూచించారు. అంతకుముందు డిఎస్పి కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతు జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన మరియు వదిలివేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా మానసిక మరియు లైంగిక దోపిడికి గురవుతున్న బాలలను చూసినప్పుడు, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రవి బాబు, లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఆర్డీవో, ఏవో,తిరుపతయ్య, సిడబ్ల్యుసి రాధమ్మ, యాదయ్యా, కమలమ్మ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఆపరేషన్ స్మైల్ టీం ఎస్సై బద్రీనాథ్, డిసిఆర్బి ఎస్సై సునిత తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగకు ఎమ్మెల్యేకు గ్రామస్తు ఆహ్వానం

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో జరగబోయే క్రిస్మస్ పండుగ వేడుకలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొనాలని కొల్లూర్ గ్రామ పెద్దలు గ్రామస్తులు డి .సమృద్ధి.డి ఆనంద్ రాజు .ఎం శాంతప్ప ఎం వెంకటప్ప బి మల్లేష్ ఎం కిష్టప్పఎమ్మెల్యే కలిసి కోరారు వీటిగ్గానూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సా నుకులంగా స్పందించారని వారు తెలిపారు

ఘనంగ్గా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ- ధరూర్

-కేటీ దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో సయ్యద్ ఖాద్రి ఖాసీం బాబా, మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మసీద్ నుంచి గంధం, జెండాలు చేతబూని బ్యాండ్ మేలాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామస్తులందరూ దర్గా వద్దకు చేరుకొని పూలు, గంధంగీలాఫ్ దర్గా లో సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు, ఖురాన్ ను నిర్వహించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముస్లిం మత పెద్దలు,యూవకులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా

నవతెలంగాణ -ధరూర్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వర్యంలో క్రిష్టియన్ మైనారిటీ సోదరసోదరిమణులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా కొత్త దుస్తుల పంపిణీ కార్యక్రమాని గద్వాల పట్టణంలోని ఎం.బి సోయోను చర్చి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై పంపిణీ చేశారు...అంతకుముందు క్రిస్టియన్ మతపెద్దలతో కలిసి కేక్ కట్టింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ. మైనార్టీలకు రక్షణ కల్పించింది... 'మత సామరస్యాన్ని కాపాడేందుకు శయా శక్తుల ప్రయత్నం చేస్తాం. దేశంలో మైనార్టీలకు రక్షణ కాంగ్రెస్ పార్టీ కల్పించింది. డిసెంబర్ నెల మిరాకిల్ మంత్.. నేను చెప్పింది వాస్తవం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్,తిమోతి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,జమ్మిచేడు ఆనంద్,బి.ఆర్,ఇమ్మానేయిల్, డిటిడిసి నరసింహులు, తుమ్మల నర్సింహులు, ఇలియాస్, జమల్,వడ్డె నరసింహులు,చర్చి సంఘ పాస్టర్ ఎస్.ఎ.భాస్కర్, సత్యానందం,నాగరాజు, డానియల్, మాణిక్యం, అజయ్,భాస్కర్, దైవ కృప దాస్, సోలోమాన్ తదితరులు ఉన్నారు.

క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- ఊట్కూర్



క్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని మండల పరిషత్ కార్యాలయంలో మక్తల్ పట్టణంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ రాబోయే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ కిట్లను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రపంచ దేశాలలో ఘనంగా జరుపుకుంటారన్నారు ఆయా కార్యక్రమంలో ఊట్కూర్ వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఊట్కూర్ మండలకాంగ్రెస్ అధ్యక్షు లు విగ్నేశ్వర్ రెడ్డి ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు కో క్కు శంకర్ మల్లేపల్లి అశోక్ రవికుమార్ పాస్టర్లు అభిమానులు పాల్గొన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

హైకోర్టు న్యాయమూర్తి సి.వి. భాస్కర్ రెడ్డి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని హైకోర్టు న్యాయమూర్తి సివి భాస్కర్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కోర్టు సముదాయాన్ని శనివారం పరిశీలించారు. తొలిసారి నారాయణపేట జిల్లా కోర్టుకు వచ్చిన హై కోర్టు న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం హై కోర్టు న్యాయమూర్తి భాస్కర్ రెడ్డి కోర్టు సముదాయంలోని జిల్లా జడ్జి ,సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీల కోర్టు హాళ్లను, స్టాఫ్ రూమ్, సెక్షన్ రూమ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఆఫీసర్స్ ఛాంబర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గదిని పరిశీలించారు. బార్ అసోసియేషన్ ఛాంబర్ లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ లు హై కోర్టు న్యాయమూర్తి భాస్కర్ రెడ్డిని శాలువా, గజ మాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా న్యాయ మూర్తి కోర్టు హాలులో ఏర్పాటు చేసిన జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహ్మద్ అబ్దుల్ రఫీ నివేదిక ను చదివి వినింపించారు. సమావేశంలో హై కోర్టు న్యాయ మూర్తి సి.వి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతు జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కేసులు పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. తక్కువ సమయంతో కూడిన డేట్ లు ఇచ్చి కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. హై కోర్టులో బెంచీ మీద రోజూ 30 కేసులను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. తన దగ్గరకు వచ్చిన కేసులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. జిల్లాకోర్టులో ఏమైన కేసులు ఉన్నాయా? అని జడ్జిలు అందరిని అడిగి తెలుసుకున్నారు. కోర్టులో స్టాఫ్ తక్కువగా ఉందని, మొత్తం105 స్టాఫ్ లో కేవలం 48 మంది మాత్రమే ఉన్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ హై కోర్టు న్యాయమూర్తికి తెలిపారు. కోస్గి కోర్టు పరిధిలో స్టేనో లేదని, కోర్టు భవనం కూడా శిథిలావస్థకు చేరిందని కోస్గి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఫరిన్ బేగం తెలిపారు. స్పందించిన హై కోర్టు న్యాయ మూర్తి కొత్త నియామకాలకు నోటిఫికేషన్ ప్రకటించే అవకాశం ఉందని, ఒక్కజిల్లా కోర్టులలోనే కాదు హై కోర్టులోను కొరత ఉందన్నారు. మొదటి సారి నారాయణ పేట కు వచ్చానని, కోర్టుల పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జిలు ఉమర్, జకియా సుల్తాన తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల జీవితాల్లో మార్పు తీసుకొచెందుకు కృషి చేయాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి రాధమ్మ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం వికలాంగుల జాతీయ వేదిక జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప అధ్యక్షత వహించగా కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఐక్యరాజ్య సమితి తీర్మానం 47/3 ద్వారా 1992లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వార్షికంగా పాటించాలని ప్రకటించారు, వికలాంగుల సమస్యలపై అవగాహన పెంపొందించడం మరియు వికలాంగుల గౌరవం హక్కులు మరియు శ్రేయస్సు కోసం పనిచేయాలని అని ఐక్యరాజ్యసమితి ఐక్యరాజ్య కమిటీ పిలుపునిచ్చిందని కానీ మన దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న వికలాంగుల జీవితాలు మారడం లేదని అన్నారు. ప్రభుత్వాలు వికలాంగుల జీవితాలు మార్పు కోసం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం, పింఛన్ పెంపు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు 2016 చట్టం అమలు చేయాలని కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎపిఆర్డి) ఆవిర్భవించినప్పటి నుండి ఉద్యమాలు చేసి వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని 2016ను సాధించుకున్నాం. ప్రభుత్వాలు ఇప్పటికైనా చిత్తశుద్ధితో వికలాంగుల హక్కులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పట్టణ నాయకులు బాలరాజ్, పేట మండల కార్యదర్శి హనుమంత్ రెడ్డి, మండలాధ్యక్షులు ఖతల్, బాలకృష్ణ మాగనూరు మండల అధ్యక్షులు బాబు,కృష్ణా మండలాధ్యక్ష కార్యదర్శులు కృష్ణ వెంకటేష్ ,ధన్వాడ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య, పెంటయ్య జిల్లా నాయకులు లక్ష్మణ్ పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగ దారుల దినోత్సవం



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరా శాఖ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పిసిఈఓ శైలజ మాట్లాడుతు వినియోగ దారులకు హక్కులు ఉంటాయని,వినియోగ దారుల హక్కులని కాపాడాలని,వినియోగ దారుల హక్కుల చట్టం1986 లో అమలులోకి వచ్చిందని ఈ హక్కును కొన్ని మార్పులు చేర్పులతో 2019 లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారని అన్నారు. వినియోగ దారులు రాయితీలు, ఉచిత ప్రకటనలు లాంటివి ఆన్లైన్ లో చూసి మోసపోవోద్దని, ఇలాంటి మోసపురిత ప్రకటనల్ని నమ్మొద్దని ఉచిత డబ్ల్యూఐఎఫ్ఐ ద్వారా హకర్లు సులువుగా దోచేస్తారని, పాస్వర్డ్ లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటిపి లను ఇతరులతో పంచుకోవద్దని, వినియోగాదారులు ఏదైన వస్తువును కొనుగోలు చేస్తున్నప్పుడు వస్తువు తయారి చిరునామా, వస్తువు తయారి తేది, వస్తువు గడువు తేది, కస్టమర్ కేర్ నెంబర్ లను సరిచుసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్ సిస్టం, మొబైల్ ఆప్ల ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగ దారులు తగు జాగ్రతలు పాటించాలని అన్నారు. రైతులు విత్తనాలు,మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైన వస్తువు కొంటే రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వినియోగదారులు మోసానికి గురి అయితే జిల్లా కన్జ్యూమర్ ఫోరమ్ లో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, జెడ్పి సీఈవో, డీఈవో, డి సి ఎస్ ఓ, కన్స్యూమర్ ఆర్గనైజేషన్లు, చౌక ధర డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకోవాలి .హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య



నవ తెలంగాణ మరికల్

నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం లిమరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలోలి విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రామ చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ కనబరిచి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, వేదింపులకు గురి చేసిన తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని గోల్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై దృష్టి సారించాలని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నైపుణ్యం కనబరచాలని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉత్సాహం ఉల్లాసం మరియు మెరుగైన ఆరోగ్యం కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసు కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కల్యాణి, నాయక్, మొదలగు వారు పాల్గొన్నారు.

ఎలాంటి తీర్మానాలు చేసిన ఎమ్మెల్యేకు, ప్రజా ప్రతినిధులకు తెలిపాలి : బెలగంది వీరన్న



నవతెలంగాణ మరికల్

మరికల్ గ్రామ పంచాయితీ చేసే ఎలాంటి తీర్మానాలు అయినా నారాయణపేట ఎమ్మెల్యేకు, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉన్నదని మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంధి వీరన్న అన్నారు. శనివారం మరికల్ ఎంపీడీవో కార్యాలయం దగ్గర విలేకరులతో ఆయన మాట్లాడుతూ మరికల్ గ్రామపంచాయతీ పరిధిలో గల హెల్త్ సెంటర్ కు సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానాన్ని ప్రజా ప్రతినిధులకు తెలియజేయకుండా వాళ్ల ఇష్టానుసారంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారినప్పటికీ నారాయణపేట ఎమ్మెల్యేగా కొత్తగా ఎన్నికైన చిట్టెం పర్ణిక రెడ్డికి కూడా సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ తీర్మానాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో భారాస నాయకులు ప్రతిపక్షంలో ఉన్న ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా గ్రామపంచాయతీ తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ గ్రామపంచాయతీ తీర్మానాలు అలాగే చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ఇలాంటి తీర్మానాలైనా ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, జె మల్లయ్య గొల్ల కృష్ణయ్య రామకృష్ణారెడ్డి, రాఘవేందర్, గొల్ల రాజు, రామకృష్ణ, కాటెప్ప, జంగిడి ఆంజనేయులు, బొంత మొగిలి, హరీష్, కె ఆంజనేయులు, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాముడి అక్షింతలు ఊరేగింపు



నవ తెలంగాణ మరికల్

మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో శనివారం సాయంత్రం అయోధ్య రామ జన్మభూమి నుంచి వచ్చినటువంటి రాముడి అక్షింతల్ని ఊరేగించారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో అక్షింతల్ని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పుర వీధుల గుండా అక్షింతల్ని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతల్ని ప్రతి ఇంటికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి భజన మండలి ప్రధాన అర్చకులు ప్రకాష్ ఆచార్యులు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలు పంపిణీ



నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఫంక్షన్ హాలు నందు శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు క్రిస్మస్ కానుకల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి శంషాద్ఇస్మాయిల్, ఎంపీపీ బేగంగోకారి, తహసిల్దార్లు మంజుల, మహమ్మద్ జుబేర్ మోహినుద్దీన్, వెంకటరావు హాజరయ్యారు. అంతకుముందు క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయవంతంగా పనిచేయాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, గోకారి, ఎంఏ శ్యాలు, మహేష్ గౌడ్, ఫయాజ్, మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, నర్సన్ గౌడ్, జాన్, సిపిఐ నాయకులు పెద్దబాబు, ధర్మరాజు, రామకృష్ణ, నరసింహ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ- ఇటిక్యాల

మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామం శ్రీమతి పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి శనివారం రాజశ్రీ గార్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో శాంతన్న మరణించడం జరిగింది కావున విషయం తెలుసుకున్న పోతురాజు సోమనాద్రి భౌతికానికి పూలమాలలు వేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు భార్య రాములమ్మ కి ఇవ్వడం జరిగింది సేవాదళం సభ్యులు పాల్గొన్నారు పోతరాజ్ భాస్కర్ మందా దేవన్న వీరేష్ పరశురాముడు బాబు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉత్తర ద్వారా ప్రవేశం



గట్టు : మండల పరిధిలోని బలిగెర గ్రామంలో శనివారం గీతం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పాఠశాలలోని ఉత్తర ద్వారా ప్రవేశం పాఠశాల ఉపాధ్యాయులు ప్రారంభించారు ముందుగా, ఉత్తర ద్వారం గేటుకు మామిడి తోరణాలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా మా పాఠశాలలో ఉత్తర ప్రవేశం ప్రారంభం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు... ఉత్తర ద్వారం ప్రవేశంతో విద్యార్థులు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రమేశ్, కరస్పాండెడ్ వీక్రముద్దిన్, సెక్రటరీ కె. వీరన్న మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.